# భగవద్గీత - అర్జున విషాదయోగం

## ధర్మస్వరూపం

1. ధర్మానికి మూలం ఏది?

జ. వేదం అఖిల ధర్మములకు మూలం (వేదోఖిల ధర్మమూలం ).

2. వేదం యొక్క లక్షణం ఏమిటి?

జ. పరబ్రహ్మ తత్వాన్ని బోధించటం.

3. భగవద్గీత ఏ సాంప్రదాయం లోనిది?

జ. పురాణ సాంప్రదాయం. ఎందుకంటే పురాణ దేవత పలికిన పలుకులు గీతగా చెపుతారు.

4. గీత అంటే ఏమిటి?

జ. పరబ్రహ్మ విద్యను తెలిపేది గీత (పరమాత్మ మాటలు).

5. సర్వగీతల సమన్వయము ఏది?

జ. భగవద్గీత. ఇందులో సర్వ విద్యల సమన్వయం ఉంది.

6. మహాభారతం పురాణ సంప్రదాయం అని ఎలా చెప్పగలం?

జ. ||నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమం
దేవీం సరస్వతీమ్ వ్యాసం తతోజయముదీరయేత్||

ఈ శ్లోకం 18 పురాణములకు ప్రధమ శ్లోకంగా చెప్పబడింది. అందువలన భారతం పురాణ సంప్రదాయంలో రచించ బడినదని చెప్పవచ్చు.

7.జయం అనగానేమి?

జ. మానవుడు సాధించ వలసిన చతుర్విధ పురుషార్థాలు ఎందులో చెప్పబడుతున్నాయో ఆ గ్రంధానికి జయం అని పేరు.

8. సంఖ్యా శాస్త్రం ప్రకారం జయం అనగా ఎన్ని సంఖ్యలు?

జ. కటపయాది అక్షర సంఖ్యా శాస్త్రం

య =1, జ =8, =18 = జయ అక్షరం కటపయాది అక్షర సంఖ్యా శాస్త్రంలో 18 సంఖ్యను తెలుపును.(కాది నవ_ క, ఖ, గ, ఘ, జ ,చ, ఛ, జ, ఝ, /టాది నవ __ ట, ఠ, డ, ఢ, ణ,త, థ, ద, ధ, /పాది పంచక __ ప, ఫ, బ, భ, మ/యాధ్యష్టక ___య, ర, ల, వ, శ, ష, స, హ, /క్ష శూన్యం __క్ష).

9. స్మృతులు అని వేటిని అందురు?

జ. శ్రుతులు చెప్పిన ధర్మములను స్మరించేవి స్మృతులు.

10. భగవద్గీతలో మొదటి పదం “ధర్మం”, చివరి పదం సంజయుడు అన్న “మతిర్మమ” పదం అర్థం ఏమిటి?

జ. ”మమ ధర్మం” స్వధర్మాన్ని ఆచరించడమే భగవద్గీత బోధ.



11. భగవద్గీత ఎవరు ఎవరికి చెప్పారు?

జ. శ్రీ కృష్ణ పరమాత్మ అర్జునునికి చెప్పారు.

12.శ్రీ కృష్ణ పరమాత్మ భగవద్గీత ఎప్పుడు చెప్పారు?

జ. 10 రోజుల యుద్ధం తరువాత చెప్పారు.

13.జగత్తును ఉద్ధరించడానికి వచ్చినవారు ఎవరు?

జ. నారాయణుడు.

14. సర్వ జగత్తు నడవడానికి, ఉద్ధరించుటకు భగవద్గీత సూచించిన రెండు ధర్మములేవి?

జ. 1. ప్రవృత్తి ధర్మం అంటే సంసారం నిర్వహణకు సంసార ధర్మం.

2. నివృత్తి ధర్మం పరబ్రహ్మం చేరుటకు వినియోగించే పరమహంస ధర్మం.

15. ప్రతి పురాణానికి, భారతమునకు వక్త, శ్రోత లెవరు?

జ. వక్త సూత పౌరాణికుడు, శ్రోతలు శౌనకాది మహర్షులు.

16. కృష్ణ పరమాత్మ భగవద్గీత భోధలో ప్రధాన యోగములేవి?

జ. భక్తి యోగం, జ్ఞాన యోగం, కర్మ యోగం. భగవద్గీత ముఖ్య ఉద్దేశ్యం ఏదైనా యోగం అవడం ప్రధానం.

17. కృష్ణుడెవరు? కృష్ణ పరమాత్మ ఆటవస్తువు ఏమి?

జ. ఓంకారముతో చెప్పబడే పరతత్వం కృష్ణుడు, అతడి ఆటవస్తువు అఖిల జగత్తు.

18. పరమాత్మ ఆజ్ఞ ఏమి? పరమాత్మ శరీరం ఏది?

జ. పరమాత్మ ఆజ్ఞ వేదం, పరమాత్మ శరీరం జ్ఞానం.

19. సనాతన ధర్మం ఎన్ని సంప్రదాయాల్లో వచ్చింది?

జ. ఒకే ధర్మాన్ని 3 సంప్రదాయములుగా అందించారు. అవి

1. పురాణ సంప్రదాయం (మిత్ర సంహితంగా).

2. కావ్య సంప్రదాయం (సర్వవిధ అలంకారములతో కాంతా సహితంగా).

3. వేద సంప్రదాయం (పరమేశ్వరుడి శాసనాత్మకమైన ధర్మం).

20.యోగం అంటే ఏమిటి?

జ. పరమ సత్యంతో కూడిన కలయికే యోగం. ఉపాయం, సాధన అనే అర్థాలున్నవి.

21.మానవ శరీరం ఎందుకు, ఎలా వచ్చింది?

జ. ధర్మం చెయ్యడానికి, పుణ్యం ద్వారా వచ్చింది.

22. ధృతరాష్ట్రుడు అనగా ఎవరు? సంజయుడు అనగా ఎవరు?

జ. ధృతం(శరీరం) ధరించువాడు, సంజయుడు సమ్యక్ జ్ఞానం కలవాడు.

23. కృష్ణం వందే జగద్గురుం అని ఎలా చెప్పగలం?

జ. కృష్ణ పరమాత్మ ఆచార్యుడిగా తాను ధర్మాన్ని ఆచరించి, ఇతరులకు ధర్మబోధ చేసి ఆచరింప చేసినవాడు అందుకు జగద్గురువు.

24. మనలోవున్న ధర్మ క్షేత్రం ఏది? కురుకేత్రం ఏమి?


జ. మన పవిత్ర శరీరం ధర్మక్షేత్రం, మనలో వున్న సాత్విక, రాజస, తామస త్రిగుణాలమధ్య సంఘర్షణ కురుక్షేత్రం.

25.ధర్మం అనగానేమి?

జ. మన ఇంద్రియాలతో, బుద్ధితో దేనిని నిర్ణయించలేవో, ఏది అవసరమో దానిని పట్టి ఉంచేది ధర్మం అంటారు.

26. మాధవ రథ అశ్వములు ఎన్ని, వాటి పేర్లు?

జ. నాలుగు. శైబ్య, సుగ్రీవ, మేఘపుష్ప, బలాహక. ఐహికంగా శైబ్య, సుగ్రీవ, బలాహక, మేఘపుష్ప అశ్వములు అంతఃకరణకి (మనో, బుద్ధి, చిత్త, అహంకారం) గుర్తు.




27. మాధవ రథ అశ్వముల రంగు ఏమిటి? అవి దేనికి ప్రతీక?

జ. తెలుపు. స్వచ్ఛత. అవి అంతఃకరణకి (మనో, బుద్ధి, చిత్త, అహంకారం) ప్రతీక.

28. హృషీకేశ నామార్థం?

జ. మనస్సు, ఇంద్రియముల అధిపతి.

29. పరమాత్మ శంఖం పేరు ఏమిటి? ఆ పేరు ఎలా వచ్చింది?

జ. పాంచజన్యం. నత్త రూపంలో ఉన్న పంచజన అనే రాక్షసిని సంహరించి, ఆ శంఖాన్ని కృష్ణుడు తీసుకున్నాడు.



30. అర్జునుడి శంఖం పేరు ఏమిటి?

జ. దేవదత్తం.

31. వృకోదర శంఖం పేరు ఏమిటి?

జ. పౌండ్రకం.

32.యుధిష్ఠిర మహారాజు శంఖం పేరు ఏమిటి?

జ. అనంతవిజయం.

33.నకుల సహదేవుల శంఖాల పేర్లు ఏమిటి?

జ. సుఘోష, మణిపుష్పకము.

34.వృకోదరుడు ఎవరు?

జ. భీముడు.

35. వృకోదర నామార్థం ఏమిటి?

జ. వృకోదరః అంటే అగ్ని. వృకోదర అగ్ని ఉదరము ఉన్నవాడు.

36. వృకోదర అనుకుంటే ఏమి అవుతుంది?

జ. జీర్ణశక్తి బాగా అవుతుంది.

37.పాంచజన్యానికి మరియు దేవదత్తానికి వినోబా భావే ఇచ్చిన చక్కటి అర్థం ఏమిటి?

జ. పాంచజన్యం – ఈ ప్రపంచంలో ఉన్న జీవరాసులన్నీ పంచ మహాభూతములచే ఏర్పడి దానియందు భగవానుడు ప్రాణం ఊదాడు. దేవదత్త - భగవానుని శరణు వేడి, అంతా మీ దయ అన్న భావం కల్గిన భక్తుడు అర్జునుడు.

38. బ్రహ్మ విద్య వినడానికి ప్రధాన అర్హత ఏమిటి?

జ. గుడాకేశ తమో గుణాన్ని జయించినవాడు అర్హుడు.

39.శ్రీరామ చంద్రమూర్తి నిర్వేదము వశిష్టుల వారిచేత ఏమి చెప్పింది?

జ. యోగ వాసిష్ఠము.

40. అంతఃకరణని ఎలా గెలవచ్చు?

జ. సాత్విక ప్రవృత్తితో. కృష్ణ పరమాత్మ చేతి లో ఈ అంతఃకరణ అనే నాలుగు (ఇవి గుర్రాల్లాగా పరుగెత్తుతాయి), పగ్గాలు పెడితే, అప్పుడు గెలుపు (జయం) మనదే.

41. గుడాకేశి అంటే అర్థం ఏమిటి?

జ. అప్రమత్తముగావున్నవాడు, గురువుగారు ALERT గా వున్నవాడు అన్నారు.

42. ఆతతాయిన లక్షణాలు ఏమిటి?

జ. ఆతతాయిన అనగా నిప్పు, విషం,పెట్టినవారు. ప్రాణ, ధన, భార్య, భూమిని అపహరించినవారు.

43. అర్జునుడి విషాదం ఎందుకు యోగం అయ్యింది?

జ. విషాదం శ్రీ కృష్ణ పరమాత్మ దగ్గర ఏడిచాడు, అంటే ఏడుపు ఈశ్వరుడి దగ్గర ఏడిస్తే అది యోగం అవుతుంది.

## శ్రీ గురువు గారి ఆశీస్సులతో

Contributors of Srimad Bhagavat Geeta Chapter 1 –Sept 2019

1. Durga Mahavadi North Carolina
2. Pavan Kumar Virginia

Formatting and Editing By Srujana Budde and Shiva Rani Induthy Proof reading by Shivarama Krishna Chintalapati Garu

సర్వం శ్రీకృష్ణచరణారవిందార్పణమస్తు

